కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

రూ.26వేల వేతనం ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : అంగన్‌వాడీ టీచర్లకు గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీ అజయ్ సారథి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఇండ్ల అద్దె, గ్యాస్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. పక్కా భవనాలను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో లలిత, పద్మ, సరిత, భానుమతి, స్వప్న, శారద, రాజ్యలక్ష్మి, పురుగుకుమార్, శ్రావణ్, రమేశ్, వికాస్ పాల్గొన్నారు.

కురవి: ఆశ కార్యకర్తలకు పలుసూచనలు సలహాలు ఇస్తున్న మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం

గర్భిణులకు అవగాహన కల్పించాలి

మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ సారంగం

కురవి, జనవరి 7 : గర్భిణులు ప్రసవాల కోసం ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చేలా అవగాహన కల్పించాలని మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గత నెలలో జరిగిన అబార్షన్లపై సమీక్షించారు. మొదటి కాన్పులో ఆడపిల్లలు ఉండి, రెండోసారి గర్భం దాల్చిన మహిళలపై నిఘా ఉంచాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతం చేయాలి

గూడూరు, జనవరి 7 : ఉపాధి పనులను వేగవంతం చేసి కూలీలకు పని కల్పించాలని డీఆర్‌డీవో మధుసూదన్‌రాజ్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పనులపై ఆయన పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్పీకి ఆహ్వాన పత్రిక అందజేత

గార్ల, జనవరి 7: గార్ల బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం జరిగే రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 5వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ స్టార్ యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

ఎస్పీకి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న యూత్ సభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS
★I, **BETHI SAMPATH** (old Name), R/O.H.No.2-65, Kondaparthy, Hanamkonda, Warangal, T.S. Have changed My Name & Address as **BETHI SAMPATH REDDY** (New-Name), R/o. H.No. 24-4-268/A/15, Darga Kazipet, Kazipet Mandal, Hanumakonda Dist. T.S. (New Address).
NTW-000

CHANGE OF NAME
I, **POLEPALLY SANTHOSH REDDY S/o NARAYANA REDDY** (New Name) R/o H.No. 9-44/6/1, Malkapur Village, Chilpur Mandal, Jangaon District-506145.TG. I have changed my name from **POLEPELLY SANTOSH REDDY** to **POLEPALLY SANTHOSH REDDY** Both Names are one and Same person.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED TELECALLERS
jobs Apply Now!
★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తాళంవేసిన ఇండ్లే టార్గెట్

- పట్ట పగలే దర్జాగా దొంగతనాలు
- భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

నర్సింహులపేట: మండల కేంద్రంలో పట్టపగలే రెండు దొంగతనాలు జరగడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. 2024 ఫిబ్రవరి నెలలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు వేముల ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో పట్టపగలే దొంగలు చొరబడి లాకర్ ఎత్తుకెళ్లారు. పెద్ద మొత్తంలో బంగారం అపహరణకు గురైన ఘటన మరువక ముందే, మండల కేంద్రంలో ఎర్రనాగి సీతారాములు, రవి ఇంట్లో పట్ట పగలే ఇంటి తాళం పగులగొట్టి భారీ ఎత్తున బంగారం, లక్షల్లో నగదు ఎత్తుకెళ్లారు. అయితే, ఈ దొంగలను పట్టుకోవడం పోలీసులకు సవాల్ మారింది. ఏడాది క్రితం ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో పడిన దొంగలే ఈ నెల 6న సీతారాములు, రవి ఇంట్లో దొంగతనానికి పాల్పడి ఉండవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వారిలో ఒకరిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి.

నర్సింహులపేట దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

వివరాలు సేకరించిన పోలీసులు..

మండల కేంద్రమైన నర్సింహులపేటలో సోమవారం పట్ట పగలే సీతారాములు, రవి ఇంట్లో రూ. 12లక్షల నగదుతో పాటు సుమారు 35 నుంచి 40 తులాల బంగారం, కేజీకి పైగ వెండి అపహరణకు గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మరిపెడ సీఐ హఫీరాం, సీసీఎస్ సీఐ ఖాసీం, ఎస్సై సురేశ్‌లు వివరాలు సేకరించారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

కురవి : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని గుండ్రాతిమడుగు(విలేజ్) జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కే జానయ్య సూచించారు. గతేడాది ఆగస్టులో భారీగా కురిసిన వర్షాలకు పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద వరద లో కొట్టుకుపోయి మృతి చెందిన సైంటిస్ట్ నూనావత్ అశ్విని జయంతిని పురస్కరించుకొని ఆమె సోదరుడు అశోక్‌కుమార్ తన సొంత ఖర్చుతో విద్యార్థులందరికీ డైరీలు, క్యాలెండర్లను మంగళవారం అందజేవారు. అశ్విని చిత్రపం వద్ద నివాళులర్పించారు. సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ... విద్యార్థులు అశ్వినిని స్ఫూర్తిగా తీసుకొని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా రామూనాయక్, మాజీ సర్పంచ్ జంగిలిహరిప్రసాద్ పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

గూడూరు, జనవరి7 : యోగా, ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యోగా, ధ్యానంపై అవగాహన కల్పించి, వారితో ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇందుకోసం యోగ, ధ్యానం ఉపయోగపడుతాయన్నారు. యోగా ట్రైనర్, మహబూబాబాద్ జూనియర్ కాలేజ్ లెక్చరర్ ఎం కుమార్ విద్యార్థులకు యోగ, ధ్యానంను ప్రాక్టీస్ చేయించారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

బయ్యారం, జనవరి 7: పదో తరగతి విద్యార్థులు 10/10 జీపీఏ లక్ష్యంగా కష్టపడి చదవాలని డీఈవో రవీందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులు ప్రణాళికతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవేంద్రాచారి, ఏఎంవో ఆజాద్, డీసీజీవో విజయకుమారి, ఉపాధ్యాయులు భిక్షం, ధనుంజయ, లక్ష్మీనారాయణ, దస్తగిరి, రవీందర్, కొలిపాక శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్, లక్ష్మయ్య, అరుణ, శోభాకుమారి పాల్గొన్నారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

గార్ల : హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో 7వ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హమాలీ కార్మికుల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కారించాలన్నారు. కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వీరస్వామి, ఇస్తారి, సర్వయ్య, రమేశ్, లక్ష్మి, ముత్తయ్య పాల్గొన్నారు.

డిమాండ్స్ డేను జయప్రదం చేయాలి

నెల్లికుదురు, జనవరి 7 : దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమ్యలను పరిష్కరించలనే డిమాండ్‌తో ఈ నెల 9న నిర్వహించనున్న డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని ఏఐయూకేస్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనులకు మౌలిక వసతులు కల్పిచాలని కోరారు. ఉపాధి పనులు 200 రోజులు కల్పించడంతోపాటు రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవులు, రవీందర్, కొమురయ్య, సాంబయ్య, సాంబయ్య, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

మహబూబాబాద్ రూరల్ : ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన నిషికాంత్ స్వైన్, సత్యజిత్ తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అమ్ముడానికి కోణార్క్ ట్రైన్ వెళ్తున్నారు. మానుకోట రైల్వే స్టేషన్‌లో పోలీస్ తనిఖీ చేస్తున్నారని ట్రైన్ దిగి రోడ్డు మార్గంలో వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న ఒక కేజీ ఎండు గంజాయి (లక్ష రూపాయాలు) విలువ, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకునట్లు సీఐ తెలిపారు. నిందితులను కోర్ట్‌లో రిమాండ్ చేశారు. టౌన్ సీఐ దేవేందర్‌ను, ఎస్సై విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మహబూబాబాద్ రూరల్ : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండల శివారులో సోమవారం రాత్రి జరిగింది. అమనగల్ గ్రామానికి చెందిన ఇస్లావత్ శ్రీను (41) పని నిమిత్తం సోమవారం రాత్రి బైక్‌పై వెళ్తున్నాడు. ముడుపుగల్ క్రాస్‌రోడ్ వద్ద బైక్ అదుపు తప్పి చెట్టుకుని ఢీకొట్టడంతో తలకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు రూరల్ ఎస్సై దీపి కారెడ్డి తెలిపారు.

పురుగుల మందు కొంటేనే .. యూరియా బస్తా..

నర్సింహులపేట : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా అమ్మకాలు ప్రారంభం కాకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిం చి, పురుగుల మందు కొంటే యూరియా బస్తా బలవంతంగా అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు. నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల్లో రబీలో రైతులు మిరుప, వరి పంటలను సాగు చేశారు. ఈ పంటలకు యూరియా అవసరం ఎక్కుగా ఉంటుంది. దీని ఆసరాగా తీసుకున్న ఎరువుల దుకాణాదారులు ఇతర మందు బస్తాలతో యూరియాకు ముడి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏవో వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. యూరియా బస్తాకు ఇతర పురుగు మం దులు లింక్ పెట్టడం, ఇతర మందు బస్తాలు ముడి పెట్టొద్దని, అధిక ధరకు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు.

వరద బాధితులకు చేయూత

మరిపెడ : వరద బాధితులకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారు పునరావాస కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తహసీల్దార్ సైదులు అన్నారు. మంగళవారం తహసీల్ కార్యాలయంలో వరదల కారణంగా ప్రభావితమైన సీతారాంతండాలోని 39 కుటుంబాలకు చేయూతనిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ మెరుగు భరత్‌కుమార్, మేనేజర్ రాములు, సతీశ్, రమేశ్ పాల్గొన్నారు.

మిర్చి పంట పరిశీలన

గార్ల : మండలంలోని కేలోత్‌తండాలో ఏడీఏ మిర్చి పంటను శ్రీనివాస్, శాస్త్రవేత్త రాంబాబు, ఏవో రామారావు , శాంతిప్రియా కంపెనీ బ్రీడర్ శ్రీధర్, మంగళవారం పరిశీలించారు. మిర్చి తోటకు వాడిన ఎరువులు, పురుగు మందుల వివరాలు వివరాలు సేకరించారు. విత్తనాల బిల్లు లాట్ నంబర్‌ను క్షుణ్ణం గా పరిశీలించి, వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు తెలిపారు.

మిర్చితోటను పరిశీలిస్తున్న ఏడీఏ

పెండింగ్ జీతాలను విడుదల చేయాలి

కొత్తగూడ, జనవరి 7 : గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, ఇందు కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని కొత్తగూడ మండల అధ్యక్షుడు కల్తి రమణయ్య అన్నారు. కొత్తగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం 51జీవోను రద్దు చేయాలని కోరుతూ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని, జీవో 60 ప్రకారం వేతనాలు కేటగిరి వారీగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్తి రమణయ్య, ఈర్ప శ్రీను, సుమన్, వేణు, గుగ్గిళ్ల వెంకన్న, ముస్కు రమేశ్, జీపీ సిబ్బంది పాపయ్య, వెంకటేష్, జలందర్, ధర్మయ్య, రామయ్య, పాపయ్య పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌కు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్ : కేరళలో నిర్వహించే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఎంపికైనట్లు హెచ్ఎం రమేశ్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో 5 కిలోమీటర్ల నడక విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు వెంకటేశ్వర్లును మంగళవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ బృందం సన్మానించింది.

అథ్లెటిక్స్‌లో రాజకుమారికి బంగారు పతకం

మరిపెడ, జనవరి 7 : నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో మరిపెడ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రాజకుమారి 100 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్‌లో రెండు బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఆమెను హెచ్ఎం అనంతరావు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. కేరళ రాష్ట్రంలో వచ్చే నెల 3న జరిగే నేషనల్ మీట్‌కు అర్హత సాధించారని, అక్కడ కూడా గోల్డ్‌మెడల్ సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

ఆశ కార్యకర్తల సేవలు అమూల్యమైనవి

తొర్రూరు : ఆరోగ్య సంరక్షణలో ఆశ కార్యకర్తల సేవలు ఎంతో అమూల్యమైనవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం తొర్రూరు పట్టణంలో నిఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అందించే ఆరోగ్య సంక్షేమ సేవ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆశ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, డాక్టర్లు జ్వలిత, మీరజ్, ప్రియాంక, నందన, మానస పాల్గొన్నారు.

జాతీయస్థాయికి విద్యార్థి ఎంపిక

తొర్రూరు, జనవరి 7 : జాతీయస్థాయి ఖోఖో పోటీలకు చర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఎంఈవో బుచ్చయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి జాటోత్ గణేశ్ అండర్-14 జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 10-13 తేదీల్లో మహారాష్ట్రలోని కొల్లాపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తనూజ, జయపాల్‌రెడ్డి, కృష్ణ, యాకూబ్‌ఆలీ, ఉపేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, స్వర్ణలత, కవిత, రాధాబాయి, పీడీ మల్లయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని దూషించిన వారిపై చర్య తీసుకోవాలి

నర్సింహులపేట : మండలంలోని గోల్‌బోడ్కతండా గ్రామ పంచాయతీ కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌ను ఫోన్‌లో అసభ్యపదజాలంతో మాజీ సర్పంచ్ భర్త దూషించాడని, అతనిపై చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శివకుమార్, సత్విక్, బస్కర్, సాయి, బాలాజీ పాల్గొన్నారు. కాగా, మాజీ సర్పంచ్ భర్త కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. జీపీ అభివృద్ధికి ఖర్చు చేసిన డబ్బుల గురించి అడిగితే పొంతన లేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై ఎంపీడీవో మాధవి, ఎంపీవో యాకన్న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అతడిపై చర్యలు తీసుకొని తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరాడు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

దంతాలపల్లి :వైద్యాధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి మురళీధర్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన ఆశ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. డాక్టర్లు, సిబ్బం ది తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్లు చైతన్య, కవిత, సూపర్‌వైజర్లు మంగమ్మ, సూజత, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ల కోసం పోడు భూముల పరిశీలన

బయ్యారం, జనవరి 7 : పోడు భూముల్లో విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం మండలంలోని నామాలపాడు భూములను ట్రాన్స్‌కో ఏఈ విజయ్ మంగళవారం పరిశీలించారు. సర్వే నంబర్ 452లో సుమారు 2వేల ఎకరాలకు సంబంధించి గిరిజన రైతులు వర్షాదారంతోనే 60 ఏండ్లుగా పంటలు సాగు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని ఇటీవల ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌కో డీఈ విజయ్ ఆ భూములను పరిశీలించారు. త్వరలోనే విద్యుత్ సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుమన్, వార్డు మెంబర్ సురేశ్, వీరభద్రం, రఘుపతి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రతే లక్ష్యం: ఎమ్మెల్యే

తొర్రూరు, జనవరి 7 : ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రతే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె తొర్రూరు ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పలురువు లబ్ధిదారులకు పంపిణీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని విధాలా మేలు చేసేలా సంక్షేమ పథకాలను అందిస్తున్నదన్నారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీడీవో నర్సింగారావు, తహసీల్దార్ శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేశ్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో భాగస్వాములవ్వాలి

చిన్నగూడూరు, జనవరి 7 : రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఎస్సై జాన్సీ అన్నారు.మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులంతా డ్రైవింగ్‌లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన ధువపత్రాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సోమన్న ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్ : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన ఇల్లందు , హనుమంతులపాడులో ఆదివారం జరిగింది. ఏస్సై వంశీధర్ కథనం ప్రకారం.. ఇల్లందు హనుమంతులపాడుకు చెందిన చీమా రాములు (59) గత నవంబర్ 9న ఆటోలో వెళ్తుండగా తోడేళ్లగూడెం శివారులో మేక అడ్డువచ్చి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చీమ రాములుకు తీవ్ర గాయాలు కాగా, హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు కిశోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అమ్మపాలెంలో యువతి..

చికిత్స పొందుతూ యువతి మృతి చెందిన ఘటన అమ్మపాలెం గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్సై వంశీధర్ కథనం.. అమ్మపాలెం గ్రామానికి చెందిన ఎల్లబోయిన స్వాతి(19) డిసెంబర్ 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి ఖమ్మం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఖమ్మంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. స్వాతికి నెల రోజుల క్రితమే వివాహం కుదిరింది. ఆమె నాయనమ్మ భూ లక్ష్మి తన మనువరాలు స్వాతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుట్టుమిషన్లుకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉచిత గృహ కుట్టు మిషన్ల కోసం క్రిస్టియన్ మైనార్టీ మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా వీటిని అందిస్తున్నామని, ఈ నెల 20వరకు అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 9573769507 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్ : పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో పదో తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో స్టడీ మెటీరియల్‌ను అందజేసి మాట్లాడారు. చదువులో వెనకబడిన విద్యార్థులను సబ్జెక్ట్‌ల వారీగా దత్తత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, హెడ్ మాస్టర్లు, టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 7 : పట్టణంలో కోట్ల విలువ చేసే